క్లుప్తంగా

సన్మానం



సన్మానిస్తున్న అధికారులు, ఉద్యోగులు

ఖమ్మంవైద్యవిభాగం: టీఎస్‌జీఓ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గుంటుపల్లి శ్రీనివాసరావును వైద్య విధాన పరిషత్ అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లోని టీవీవీపీ కార్యాలయంలో జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రాజశేఖర్‌గౌడ్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఏడీ కె.శ్రీనివాసరావు. సునీల్ నాయక్, రామారావు, రమేష్, శ్యామ్ లాల్, రహీం, రత్నాకర్, సాయికృష్ణ, అరుణ్, కాసిం, అశ్విని, నీలావతి, నజ్మా, శ్రీనివాస్,మేరీ, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

ఆలయాల కమిటీ ఎన్నిక



కమిటీని ప్రకటిస్తున్న సంఘం నాయకులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని పాండురంగాపురంలోని శ్రీవిరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నూతన కమిటీని సోమవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు బాణాల వెంకటాచారి, పెందోటి సోమేశ్వరచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక పూర్తి చేసినట్లు తెలిపారు. నూతన అధ్యక్షుడిగా నల్లనాగుల కోండయ్య చారి, కార్యదర్శిగా నర్సింగోజు కృష్ణామాచారి, కోశాధికారిగా మేడేపల్లి రమాదేవి, ప్రచార కార్యదర్శిగా చెన్నోజు దిగ్విజయచారి, సహాయ కార్యదర్శులుగా మడుపు శ్రీను, గౌరవ అధ్యక్షుడిగా దిగోజు భిక్షమయ్య, వెంకటచారి, గౌరవ సలహాదారులుగా కోనపర్తి రాజేశ్వరరావు, పెందోట సోమేశ్వరచారి ఎన్నికయ్యారు.

గంగమ్మ తల్లి దేవాలయం కమిటీ..



చైర్మన్ రవిని సన్మానిస్తున్న నాయకులు

నేలకొండపల్లి: గంగమ్మ తల్లి దేవాలయం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కమిటీ చైర్మన్ మన్నె రవి అన్నారు. సోమవారం స్థానిక వేణుగోపాలస్వామి దేవాలయంలో గంగమ్మ దేవాలయం కమిటీ ప్రత్యేక సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా మన్నె రవి, ఉపాధ్యక్షుడిగా కురాకుల ఉపేందర్, కోశాధికారిగా మొగరపు రోశయ్య, కమిటీసభ్యులుగా తెల్లమేకల శేషుబాబు, దోతి చంద్రం, చిలకల ఉపేందర్, దిద్దు రాములు, రేపాకుల కుమార్, మెట్టేల సంపత్, చిన్న బోయిన మల్లయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయకులు మన్నె కృష్ణారావు, గొలుసు రవి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ మాజీ చైర్మన్‌పై కేసు కొట్టివేత

నేలకొండపల్లి: తనపై పెట్టిన ఎస్సీ, ఎస్టీ కేసును కొట్టివేశారని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ సోమవారం తెలిపారు. గత ప్రభుత్వం హయంలో తనపై కక్షసాధింపు కేసులు బనాయించారని ఆరోపించారు.

కొత్త పింఛన్ విధానాన్ని విరమించుకోవాలి

రఘునాథపాలెం: నూతనంగా ప్రవేశపెట్టబోతున్న యూనిఫైడ్ పెన్షన్ సిస్టంను విరమించుకోవాలని పాత పెన్షన్స్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సోమవారం మండల పీఆర్టీయూ శాఖ ఆధ్వర్యంలో డీటీకి వినతిపత్రం అందజేశారు. సంఘం మండల అధ్యక్షుడు గుర్రం కేశవరావు, ప్రధాన కార్యదర్శి తూమాటి సైదుబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు సోమల నాయక్, రాష్ట్ర బాధ్యులు రేపాల శ్రీనివాసరావు, సంఘ సభ్యులు వినోద్ కుమార్, ముకుందరావు, నాగమల్లేశ్వరచారి, మూర్తి, సుజాత, కవిత, ఫైజా ఉన్నారు.

పాలాభిషేకం

రఘునాథపాలెం: మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడాన్ని హర్షిస్తూ మండలంలోని మంచుకొండ గ్రామంలో ఆయన చిత్రపటానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, యరకల సంఘం ఆధ్వర్యంలో సోమవారం పాలాభిషేకం చేశారు. నాయకలు, తదితరులు ఉన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సంక్రాంతికి వస్తున్నాం
వినోద	గేమ్ చేంజర్
సాయిరాం	డాకు మహారాజ్
ఆదిత్య	గేమ్ చేంజర్
శ్రీనివాస	డాకు మహారాజ్
సినీ గెలాక్సీ	డియర్ కృష్ణ

- ఖమ్మం గాంధీచౌక్

వరంలా.. బీటెక్ కళాశాల

పాలేరులో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి రూ.108.60 కోట్లు మంజూరు

- త్వరలోనే పనుల ప్రారంభానికి ఏర్పాట్లు
- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు



తాత్కాలికంగా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసిన వైటీసీ భవనం

ఖమ్మంరూరల్: ఇంజనీరింగ్ విద్య అంటేనే లక్షల ఖర్చుతో కూడుకున్నది. పేద, మధ్యతరగతి విద్యార్థులు అంత ఖర్చు చేసి ఇంజనీరింగ్ విద్య అభ్యసించలేక చాలా వరకు వేరే డిగ్రీ కోర్సుల వైపు మొగ్గు చూపసాగారు. ఈ మేరకు పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుండంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేసింది. ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో మంత్రిగా ఉన్న పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాసరెడ్డి కళాశాలపై దృష్టి సారించి నిర్మాణానికి రూ.108.60 కోట్లు నిధులు మంజూరు చేయించారు.

2023లో తరగతులు ప్రారంభం..

కళాశాల మంజూరైనప్పటికీ శాశ్వత భవనాలు లేకపోవడంతో ఒక ఏడాది మొదటి ఏడాది విద్యార్థులకు బారుగూడెంలోని ఓ ప్రైవేట్ కళాశాలను అద్దెకు తీసుకుని తరగతులు నడిపించారు. అక్కడ అద్దె లక్షల్లో ఉండటంతో మద్దులపల్లిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ వైటీసీ భవనంలోకి మార్చారు. ప్రస్తుతం ఒక్కో బ్రాంచ్‌లో 66 మంది చొప్పున మొత్తం ఐదు బ్రాంచిల్లో 330 మంది చదువుకునే అవకాశం కల్పించారు. అయితే 2023–24లో మొదటి బ్యాచ్ ప్రారంభం కాగా 150 మంది, అదే విధంగా 2024–25 బ్యాచ్‌కు 160 మంది ప్రవేశం పొందారు. ప్రస్తుతం ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో కలిపి 310 మంది ఆయా బ్రాంచిల్లో విద్యనభ్యసిస్తున్నారు. ఒక రెగ్యులర్ అధ్యాపకునితో పాటు మరో 8 మంది తాత్కాలిక ప్రాతిపదికన అధ్యాపకులు, ఇద్దరు గెస్ట్ లెక్చరర్లు బోధిస్తుండగా ముగ్గురు నాన్‌టీచింగ్ స్టాఫ్ పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా నియోజకవర్గానికి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరవడం, తక్కువ ఖర్చుతో ఇంజనీరింగ్ అభ్యసించవచ్చని విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

30 ఎకరాల్లో భవన నిర్మాణాలు..

మద్దులపల్లి పరిధిలో ఉన్న ప్రభుత్వానికి చెందిన 30 ఎకరాల్లో కళాశాల భవన నిర్మాణాలకు గాను ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసింది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని జేఎన్‌టీయూహెచ్ ఉన్నతాధికారులతో మాట్లాడి నిర్మాణానికి ఎంత భూమి అవసరమో అందుకు తగ్గట్లుగా నిధులు మంజూరు చేయించి భూమి కేటాయించారు. అయితే ఇప్పుడు కేటాయించిన భూమి 30 ఎకరాలకు అదనంగా మరో 17 ఎకరాలు అవసరం ఉంటుందని అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించారు. విద్యార్థులకు అవసరమైన ల్యాబ్‌లు, తరగతి గదులు, అధ్యాపకులకు సంబంధించిన గదులతో సువిశాలంగా నూతన భవన నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించారు. దీనికి తోడు ప్రస్తుతం నిర్వహిస్తున్న వైటీసీ భవనాల్లో బాలికలకు వసతి లేకపోవడంతో ఇబ్బందిగా ఉండటంతో దీన్ని దృష్టిలో ఉంచుకుని నూతన భవన నిర్మాణాల్లో బాలికలకు కళాశాల ఆవరణలోనే హాస్టల్ వసతి ఏర్పాటు చేస్తే రక్షణగా వరంగా బావుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా ఇప్పుడున్న అధ్యాపకుల సంఖ్యను రెండింతలు పెంచాల్సి ఉంది.

తక్కువ ఖర్చుతో చదువుతున్నా..



తక్కువ ఖర్చుతో ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్నా. అదే ప్రైవేట్ కళాశాల అయితే భరించలేని ఫీజులుంటాయి. ఇక్కడ ప్రభుత్వ కళాశాల రావడం ఇక్కడ ఫీజుతో చదువుకోవడంతో నా ఇంజనీరింగ్ చదవాలనే కోరిక నెరవేరింది.

– అభిరాం, బీటెక్ ద్వితీయ సంవత్సరం

కళాశాల ఏర్పాటు మాకు వరం



ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయడం బాలికలకు వరం. ఎక్కడో దూరప్రాంతంలో చదువుకోవాలంటే వెళ్లి రావడం కొంత ఇబ్బందిగా ఉంటుంది. పైగా ఫీజులు లేకుండానే చదువుకునే అవకాశం రావడం సంతోషంగా ఉంది.

– ఉజ్వల, బీటెక్ ద్వితీయ సంవత్సరం

లక్ష్యం నెరవేరుతుంది



ప్రైవేట్ కళాశాలలో ఇంజనీరింగ్‌లో చేరాలంటే ఆర్థికభారంతో చేయలేమోననే ఆందోళన ఉండేది. ఇంతలోనే ఇక్కడ ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయడంతో ఈ కళాశాలలో చేరాను. ఇంజనీరింగ్ చదవాలన్నా నాలక్ష్యం నెరవేరుతుంది.

– త్రివిక్రమ్, ద్వితీయ సంవత్సరం

మట్టి తవ్వకాల్లో లెక్కలు తేల్చాలి



గుట్ట వద్ద పరిశీలిస్తున్న నాయకులు

రఘునాథపాలెం: బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందే అన్న చందంగా రఘునాథపాలెం మండలంలో మట్టి తవ్వకాలను బట్టి అర్థం అవుతుందని, మట్టి తవ్వకాల్లో అక్రమాలు జరిగాయని వాటి లెక్కలు తేల్చాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గెల్లా సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని పువ్వాడనగర్ వద్ద పీర్లగుట్టలో మట్టి తవ్వకాలను వారు పరిశీలించారు. బీఆర్ఎస్ హయాంలో గుట్టలు మాయమయ్యాయని ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నాయకులు నేడు వారి పాలనలో కూడా అక్రమ తవ్వకాలు సాగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. గుట్టల వద్ద హద్దులు, వారికి కేటాయించిన లీజు ఎంతమేర అనేది ఎక్కడా కనపడటం లేదని తక్షణం అధికారులు హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. గుట్టను సందర్శించిన వారిలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుత్తా వెంకటేశ్వర్లు, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, మండల అధ్యక్షుడు గుత్తా వంశి, మాజీ అధ్యక్షుడు పొట్టపల్లి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

ఖమ్మంమయూరిసెంటర్: టీజీఎస్ఆర్టీసీ ఖమ్మం డిపో పరిధిలో ప్రయాణికుల సమస్యలు, సూచనలను తెలుసుకునేందుకు నేడు(మంగళవారం) డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ దినేష్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు 28న సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు 9959225958 నంబర్‌కు కాల్ చేసి మాట్లాడవచ్చని పేర్కొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ



శ్రీకాంత్‌గౌడ్‌తో నాయకులు

ఖమ్మంవన్‌టౌన్: హైదరాబాద్‌లోని మాసాబ్‌ట్యాంక్‌లో గల డీఎస్ఎస్‌భవన్‌లో సోమవారం తెలంగాణ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఖమ్మం అభివృద్ధిపై రూపొందించిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఖమ్మం నగర చైర్మన్ బాణాల లక్ష్మణ్, కురుమ సంఘం నగర అధ్యక్షుడు దేవర వెంకన్న పాల్గొన్నారు.

కేవీపీఎస్ క్యాలెండర్లు..

ఖమ్మంరూరల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ పి.రాంప్రసాద్ కేవీపీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్లను తహసీల్దార్ ఆవిష్కరించారు. నాయకులు పి. సత్యనారాయణ, ఉప్పలయ్య, వెంకట్రావు, వరకుమార్, వి.నాగేశ్వరరావు, ఎం.సారయ్య, బాలరాజు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన..

తిరుమలాయపాలెం: మండలంలోని తాళ్లచెరువు, దమ్మాయిగూడెం గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చావా శివరామకృష్ణ పూర్ణయ్య, ముక్కపాటి నాగేశ్వరరావు, రంజిత్‌కుమార్, చిన్నవెంకయ్య, వెంకన్న పాల్గొన్నారు.

ప్రతీ అధికారి క్షేత్ర స్థాయిలో ఉండాలి

నేలకొండపల్లి: గ్రామస్థాయిలో అన్ని శాఖల అధికారులు గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గత నెలలో జరిగిన సమావేశంలో వచ్చిన అంశాలపై శాఖల వారీగా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని శాఖల పనులను శరవేగంగా పూర్తి చేయాలన్నారు. పనులపై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంను పర్యవేక్షించాలన్నారు. బి.చలపతిరావు, బాలకృష్ణ, భాస్కర్, నారాయణరావు, అవినాష్ పాల్గొన్నారు.

నివాళి..

కూసుమంచి: కూసుమంచికి చెందిన ప్రముఖ అర్చకులు దేవులపల్లి శివరామయ్య శర్మ ఆదివారం మృతిచెందగా ఆయన మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి, కందాళ విజయమ్మ, దీపిక తదితరులు ఉన్నారు.

భవనం తొలగింపు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని వైరా రోడ్డు నుంచి సీక్వెల్ రోడ్డుకు వెళ్లే మార్గంలో రోడ్డు వెడల్పు కోసం భవనం తొలగింపు పనులను సోమవారం కేఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రారంభించారు. జలాంజనేయస్వామి దేవాలయం పక్క రోడ్డులోకి ప్రవేశించే మార్గం వద్ద రోడ్డు ఇరుకుగా ఉండడంతో ప్రారంభంలో ఉన్న ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన భవనంలో ఒక గది మేరా భవనాన్ని తొలగించే పనులు ప్రారంభించారు.



కూల్చివేత చేపడుతున్న సిబ్బంది

ఎన్ఎంఎంఎస్ఈ పరీక్షల్లో ప్రతిభ



విద్యార్థులతో యాజమాన్యం

ఖమ్మంసహకారనగర్: ఎన్ఎస్‌టీఎస్ఈ (నేషనల్ లెవెల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్) ఫైనల్స్‌లో ఖమ్మం మమత రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు పి.పార్థు, జి.ఆశ్రిత్, పి.అభినవ్, వి.గోకుల్, శ్రీనాథ్, పి.బాలు, శ్రీసాయిశౌరి, జి.హరిహరసాయి, జి.విధుర్‌తో మరో 17 మంది బహుమతులు గెలుచుకోగా, 22 మంది విద్యార్థులు ఆల్ ఇండియా 100లోపు ర్యాంకులు సాధించారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను చైర్మన్‌తో పాటు డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్ మాథూర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ టీఎల్ఎన్.శర్మతో పాటు రామకృష్ణారెడ్డి, రాజశేఖరరెడ్డి తదితరులు సోమవారం అభినందించారు.

రేపు కేఎంసీలో రెవెన్యూమేళా

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రెవెన్యూ సంబంధించిన సమస్యలతో అధికమంది వస్తున్నారని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు రేపు(బుధవారం) కేఎంసీ కార్యాలయంలో రెవెన్యూ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ అభిషేక్ అగస్త్య ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ తప్పులు, ఇంటి నంబర్ల సవరణ, ఇంటి పన్ను నమోదులో అప్పులు, పన్ను ఎక్కువగా నమోదైన, డబుల్ ఇంటి నంబర్లు, పన్నుల సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా అల్లిపురం ఈ నెల 30న రెవెన్యూ క్యాంపును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

నిధులు కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలి

నేలకొండపల్లి: వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మిక సంక్షేమానికి ఖర్చు చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముదాం శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నూతక్కి గంగాధర్‌రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు మిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షకురాలు స్వరూపను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కెవీ.రెడ్డి, ఏటుకూరి రామారావు, నరసింహారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, దండా సూర్యానారాయణ, జమాల్, కొంగర నారాయణరావు, పాలడుగు పూర్ణచందర్‌ప్రసాద్, అబ్దుల్లా, మల్లికార్జున్, నాగమణి, పార్వతి, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే కోరం కనకయ్య



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి: సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వ పథకాలను అర్హులైన అబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో తహసీల్దార్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కల్యాణలక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి సంక్షేమ పాలన చేస్తుంటే చూసి ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందుతాయన్నారు. అనంతరం మండలంలోని బర్లగూడెం గ్రామానికి పలు కుటుంబాలు మాజీ ఎంపీపీ మాలోత్ సరిరాంనాయక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు పుచ్చకాయల వీరభద్రం, ధనియాకుల హన్మంతరావు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఇల్లెందు ఏఎంసీ డైరెక్టర్లు గుగులోత్ గబ్రూనాయక్, మాలోత్ బావ్ సింగ్, ఎంపీడీఓ రవీందర్, ఏఓ తారాదేవి, ఏపీఓ శ్రీరాణి, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, సరిరాంనాయక్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఫిర్యాదులపై సత్వరమే స్పందించండి

- మేయర్ పునుకొల్లు నీరజ



ఫిర్యాదులు స్వీకరిస్తున్న మేయర్ నీరజ

ఖమ్మంమయూరిసెంటర్: మున్సిపల్ కార్పొరేషన్‌లో నిర్వహించే గ్రీవెన్స్‌కు వచ్చే ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని నగర మేయర్ పునుకొల్లు నీరజ అధికారులను ఆదేశించారు. సోమవారం కేఎంసీ గ్రీవెన్స్‌లో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను మేయర్ స్వీకరించి పరిశీలించారు. ఫిర్యాదులను సంబంధిత అధికారులకు బదలాయించారు. అధికారులు ఫిర్యాదులను బుట్టదాఖలు చేయకుండా వెంటనే పరిష్కారం చూపాలన్నారు. కేఎంసీ గ్రీవెన్స్‌లో 38 ఫిర్యాదులు రాగా.. వీటిలో 31 ఫిర్యాదులు రెవెన్యూ విభాగానికి సంబంధించినవే ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఏవో శివలింగం, ఆర్‌వో జి.శ్రీనివాసరావు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ వసుందర, ఏఎస్‌వో లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వేలు, సభలతో కాలయాపన



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్: సర్వేలు, సభల పేరుతో పథకాలను లబ్ధిదారులకు అందజేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాది కాలం దాటినా ఇప్పటి వరకు ప్రకటించిన పథకాలను అమలు చేయడంలో విఫలమయిందన్నారు. నిజమైన లబ్ధిదారులను విస్మరించి, గత ప్రభుత్వం చేసిన తప్పులనే ఈ ప్రభుత్వం చేస్తుందన్నారు. రేపే(బుధవారం) అన్ని మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాలయాల ఎదుట పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, సీవై.పుల్లయ్య, అశోక్, జి.రామయ్య, బందెల వెంకయ్య, టి.ఝాన్సీ, మంగతాయి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు

కూసుమంచి: అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేయటం జరుగుతుందని ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా జరిగిందని, సర్వే అనంతరం వచ్చిన అర్హుల జాబితాలను గ్రామ సభలో ఉంచామన్నారు. జాబితాల్లో అనర్హులను తొలగించి అర్హులకు ఇళ్లు ఇస్తామన్నారు. అర్హత ఉండి ఇళ్లు రాకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు.

భారతమాతకు పూజలు



పూజ చేస్తున్న బీజేపీ నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: మాతృభూమి కార్యక్రమంలో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కమాన్‌బజార్‌లో భరతమాతకు పూజా కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్రం ప్రసాద్, పసుమర్తి సంతోష్, గుర్రాల నాగేందర్, దారా శ్యాము, వంగవీటి కరుణాకర్, సుబ్బి రాము, నాగేశ్వరరావు, పాలెపు రాము పాల్గొన్నారు.

నర్సరీకి ఎన్నెస్పీ స్థలం కేటాయింపు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో మొక్కల పెంపకం కోసం నర్సరీని ఏర్పాటు చేసేందుకు ఎన్నెస్పీ అధికారులు స్థలం కేటాయించినట్లు కేఎంసీ అధికారులు వెల్లడించారు. నర్సరీ ఏర్పాటుకు కేఎంసీకి స్థలం అవసరం ఉందని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కోరామని, స్పందించిన ఆయన అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో 52వ డివిజన్ ఎన్ఎస్పీ క్యాంపులో స్థలాన్ని కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు.

ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న సురేష్‌నాయక్

ఖమ్మంరూరల్: మండలంలోని కొండాపురం శివారు సీతారాంపురానికి చెందిన దార రమేష్ కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా డయాలసిస్ నిమిత్తం కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్‌నాయక్ సోమవారం రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగార్జున, ప్రద్యుమ్నచారి, దాసరి వీరభద్రం, కళ్లెం శేష్‌రెడ్డి, కొక్కు రాజు మహేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పత్రాలు పంపిణీ

రఘునాథపాలెం: మండలంలోని చిమ్మపుడిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు మంజూరైన సీఎం రిలీఫ్‌ఫండ్ మంజూరి పత్రాలను సోమవారం గ్రామంలో ఆయా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆత్మకమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెరుకూరి పూర్ణ, కాంగ్రెస్ మండల కన్వీనర్ వాంకుడోత్ దీపక్, బాలాజీనాయక్, కరుణాకర్‌రెడ్డి ఉన్నారు.

సభను జయప్రదం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం అంబేద్కర్ భవన్‌లో నేడు(మంగళవారం) జరిగే విలీనసభను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మస్తాన్ కోరారు. ఈ మేరకు సోమవారం సభలకు సంబంధించిన కరపత్రాలు ఖమ్మం ఎస్సార్‌అండ్ బీజీఎన్ఆర్ కళాశాల ఎదుట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొంతకాలంగా రెండు రాష్ట్రాల్లో విడివిడిగా పనిచేస్తున్న పీడీఎస్‌యూ ఐక్యమవ్వనుందన్నారు. సంఘం చరిత్రలో ఇదొక చారిత్రాత్మకమైన సందర్భమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చందుసాగర్, భాను, రవికుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర కౌన్సిల్‌ను జయప్రదం చేయండి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మంమామిళ్లగూడెం/తిరుమలాయపాలెం: ఫిబ్రవరి 4, 5 తేదీల్లో భద్రాచలం పట్టణంలో జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ కోరారు. ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం ఆయన సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యారంగ సమస్యలపై పోరాటానికి భద్రాచలంలో జరిగే సభల్లో కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.లక్ష్మణ్, వెంకటేష్, నాయకులు పృథ్వీ, యశ్వంత్, వినయ్, సందీప్, నాసిర్, అశోక్, ప్రసాద్, స్టాలిన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలులో సభల పోస్టర్లను జిల్లా అధ్యక్షుడు జి.లక్ష్మణ్ ఆవిష్కరించి మాట్లాడారు. నాయకులు కటారి సందీప్, నాయకులు ఉదయ్, మనోజ్, విష్ణు, మహేష్, కార్తీక్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.